# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 21 | పేజీలు: 5 | వెల: రూ.4/- | మంగళవారం 9 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)

ఆధార్ ద్వారా నిజమైన పౌరులను మాత్రమే ఓటు వేయడానికి అనుమతించాలని పేర్కొంది. నకిలీ పత్రాల ఆధారంగా నిజమైన పౌరులని చెప్పుకునే వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను ధర్మాసనం ఆదేశించింది. ఓటర్ల ధ్రువీకరణకు ఆధార్‌ను అధికారులు ఎందుకు స్వీకరించట్లేదని గతంలో ఇచ్చిన షోకాజ్ నోటీసులపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ధర్మాసం ఆదేశించింది. బిహార్‌లో ఓటరు నిర్ధారణ కోసం ప్రస్తుతం 11 పత్రాలను పౌరులు సమర్పిస్తున్నారు. ఆధార్‌ను 12వ నిర్దేశిత పత్రంగా చేర్చాలని ఎన్నికల కమిషన్‌కు సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది.

## నగర దాహార్తిని తీర్చేందుకు

# గోదావరి నీళ్లు సరఫరా

### సీఎం రేవంత్ రెడ్డి

### 7360 కోట్లతో చేపట్టనున్న గోదావరి జలాల పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం)

నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.సోమవారం గండిపేట మండలం ఉస్మా న్ సాగర్ వద్ద రూ.7360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి త్రాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, 3 శంకుస్థాపన కు ముఖ్యమంత్రి హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణమని, కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు. 1965 లో మంజీరా నది నుంచి 2002 లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదని వివరించారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని, నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందని ముఖ్యమంత్రి తెలిపారు. కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా వాసులు ఫ్లోరైడ్, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషతుల్యమైన మూసీని ప్రక్షాళన చేస్తానని నల్లగొండ జిల్లా ప్రజలకు ఆనాడే మాట ఇచ్చానని, ఇందుకోసం మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశామని, ప్రక్షాళన చేసి తీరుతామని చెప్పారు.20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలించబోతున్నామని, ఇందులో 16 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి కోసం, 4 టీఎంసీల ను చెరువులను నింపుకుంటూ మూసీకి తరలించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు ఎందుకు మూసీ నది ప్రక్షాళన చేయలేదన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్ తరలిస్తున్నాం, ఆ ..మిగతా 2లో



## 21 నుంచి స్కూళ్లకు

# దసరా సెలవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

# రాహుల్‌ను ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బిఆర్ఎస్

### ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది

### టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని ..మిగతా 2లో



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

### ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి

### ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం

### సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్

### 6 నుంచి ఓట్ల లెక్కింపు.. వెంటనే ఫలితం ప్రకటన





న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ ..మిగతా 2లో




## 1100 కోట్ల పనులను

# 5500 కోట్లకు ఎలా పెంచారు

### భారీ కుంభకోణం బయటపెట్టిన కేటీఆర్

### కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట

### దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట

### ఇది మరొక కుంభకోణం: కేటీఆర్


హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)

కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ..మిగతా 2లో


# నగర దాహార్తిని తీర్చేందుకు
# గోదావరి నీళ్లు సరఫరా

మొదటి పేజీ తరువాయి...

సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారని అన్నారు. తుమ్మిడిహెట్టీ దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు.ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని, అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైసింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను డిసెంబర్ 9 న తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తామని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మా ప్రభుత్వం తిప్పికొడుతుందని ఆయన తెలిపారు. ఇది ఇందిరమ్మ రాజ్యం.. పేదోళ్ల రాజ్యం.. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందిని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, కోటిన్నరకు పైగా జనాభా ఉన్న నగరానికి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ నగరానికి నిజాం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రాష్ట్రం వచ్చిన పదేళ్లలో గత ప్రభుత్వం గోదావరి నుంచి చుక్క నీరు అందించలేదన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ...హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని , మళ్లీ కాంగ్రెస్




పార్టీ ఆధ్వర్యంలోనే జంటనగర వాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నామని, వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, నగరవాసులకు అంతర్జాతీయ జీవన ప్రమాణాలను అందించాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

మొదటి పేజీ తరువాయి...

సీపీ రాధాకృష్ణన్ (67) , విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో్ర పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫున పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11) .. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్‌ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్‌ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

## 1100 కోట్ల పనులను 5500 కోట్లకు ఎలా పెంచారు

మొదటి పేజీ తరువాయి...

ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు

పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. అమృత్ టెండర్లను కూడా పొంగులేటి కంపెనీకి ఇచ్చారని అన్నారు. రాఘవ కంపెనీని కూడా గతంలో రేవంత్ రెడ్డి తిట్టాడని.. ఇప్పుడు మాత్రం ఆ కంపెనీకి పనులు ఇస్తున్నాడని విమర్శించారు. మూసీని కూడా టెండర్లు కాకముందే మేఘాకు ఇవ్వాలని అన్ని ఏర్పాట్లు చేసేశారని అన్నారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు.

ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై ఇప్పటి వరకు ఎందుకు బీజేపీ మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అదానీతో మీ సంబంధాలు ఏ విధంగా బలపడుతున్నాయో మాకు తెలుసని వ్యాఖ్యానించారు. మీ కుంభకోణాలను బయటపెడుతున్నందుకు మమ్మల్ని ఇబ్బంది పెట్టే పని చేస్తారని.. అయినా సరే ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఈడీ దాడులపై ఇప్పటి వరకు స్పందించకపోవటం అంటే బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యిందన్నది స్పష్టంగా తెలిసిపోతుందని కేటీఆర్ అన్నారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపోళ్లు నిద్రపోతున్నారా? నిజాయితీ ఉంటే ఎందుకు విచారణ జరపటం లేదని ప్రశ్నించారు.

ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత్ టెండర్లను ముఖ్యమంత్రి బావమరిదికి రూ. 11 వందల కోట్ల పనులను ఎలా ఇస్తారంటూ కేంద్రమంత్రి నేను ఉత్తరం రాస్తే ఇప్పటి వరకు స్పందన లేదని తెలిపారు. గౌతమ్ అదానీ కొడుకుతో నాలుగు గంటల పాటు రేవంత్ రెడ్డి ఇంట్లోనే చర్చలు జరిపారని తెలిపారు. మోదీ కోసం దామగుండం, అదానీకి సిమెంట్ ఫ్యాక్టరీ, మేఘా కృష్ణా రెడ్డికి అన్ని ప్రాజెక్ట్ లు ఇస్తున్నారని అన్నారు. రాయదుర్గంలో 84 ఎకరాలను కూడా ఆదానీకి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎవ్వరు, ఎప్పుడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతాడా ? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా.. సర్కస్ నడుపుతున్నారా అని మండిపడ్డారు. ఈ బీజేపీ, కాంగ్రెస్ నాయకుల బాగోతాలను బట్టలిప్పి ప్రజల ముందు నగ్నంగా నిలబెడతామని స్పష్టం చేశారు. .



### భక్తుల మనోభావాలకు అనుగుణంగా
## ఆలయాల అభివృద్ధి

**వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు**

**బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)**

మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగు ణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు

**బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)**

సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

**సిఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు.సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటు-ంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ ఆలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.

### రాహుల్‌ను ప్రధాని చేయడానికి
## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

# కేటీఆర్ గద్వాల పర్యటనను విజయవంతం చేద్దాం

### రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది

### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే





గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) ఈనెల 13న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గద్వాల పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 13న కేటీఅర్ పర్యటనలో నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో సభ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఅర్ఎస్ నాయకులు బాసు హన్మంతు నాయుడు అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ఈనెల 13న గద్వాల నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని, కేటీఆర్ రోడ్ షోను మరియు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే,గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,మాజీ జడ్పీటీసీ లు,మాజీ కౌన్సిలర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతారని తెలిపారు. ఎన్నికల్లో అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను,కార్మికులను,ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని విమర్శించారు. పదేళ్ళ కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు. పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని, బీజేపీ,కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు,ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,బనాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీకి చెక్కు అందజేస్తున్న దాత చంద్రకళ

## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 51,116 రూపాయల విరాళం అందజేసిన ఎం.వి చంద్రకళ

కొత్తకోట, సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణానికి చెందిన గజ్జల అనురాధ గజ్జల శ్యామ్ సుందర్ గౌడ్ సీనియర్ గురుస్వామి అభ్యర్థన మేరకు ఆయన సోదరి మహబూబ్ నగర్ వాస్తవ్యులు స్వర్గీయ ఎం.వి వెంకటయ్య గౌడ్ , ఎంవి హరీష్ కుమార్ గౌడ్ ల జ్ఞాపకార్థం ఎం.వి చంద్రకళ 51,116 రూపాయల విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , పొగాకు అనీల్ కుమార్ , విశ్వనాథం గంగాధర్ , బలిజ లింగేశ్వర్ , సత్యం సాగర్ , సత్యం సాగర్ , వేముల సుధాకర్ రెడ్డి , వారణాసి సతీష్ కుమార్ , లక్ష్మీనారాయణ యాదవ్ , భీమ కిషోర్ కి అందజేశారు. ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి ప్రతినిధులు విరాళ దాతల కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వదించి ధన్యవాదములు తెలియజేశారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న పరుమాల రేవతిని సన్మానిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయులకు గుర్తింపు: కలెక్టర్ ససంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం)అంకితభావంతో పనిచేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి గుర్తింపునకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల్ లోని అనంత ఫంక్షన్ హాల్లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న జాంపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు పరుమాల రేవతి ని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల, డీఈఓ అబ్దుల్ ఘనీ ప్రశంస పత్రం, మేమెంటో, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు విద్యాభ్యాసం చేసి వారి అభ్యున్నతికి నిస్వార్థంగా కృషి చేసేది ఉపాధ్యాయులేనన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు అధికారులు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం) ప్రజావాణికి (64) ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ- 42, ఇతర శాఖలు - 22, మొత్తం 64 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల మధ్య నిలిచిన మురుగునీటిని చూపిస్తున్న సిపిఎం నాయకులు

## ప్రజా సమస్యలు పరిష్కరించండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ

గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్) సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం)ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం ధరూర్ మండలంలోని కుర్వ వీధి నుండి స్థానిక సమస్యలపై సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థను అన్ని విధులలో, సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహించి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, కుటుంబాల మధ్య తగాదాలకు, ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. మండల కేంద్రంలో ఖాళీ స్థలాలు, ప్లాట్ లలో కంపచెట్లు పెరిగాయని వాటిని తొలగించకపోవడం వల్ల విష పురుగులు సంచరిస్తున్నాయని, దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో సుమారు 3000 పైగా దళిత జనాభా ఉన్నప్పటికీ 20 కుంటల స్మశాన వాటిక మాత్రమే ఉందని, అది కూడా క్రమేపి కబ్జాకు గురి అవుతున్నదని తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదని, సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం పెరిగిందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. బస్టాండ్ నిర్మించిన నిరుపయోగంగా మారిందని బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని తమ దృష్టికి తెచ్చారని అన్నారు. గ్రామ జనాభాకు అనుగుణంగా పంచాయతీ కార్మికులను నియమించకపోవడం వల్ల పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. చెత్తను ఒక చోట చేర్చేందుకు ప్రత్యేక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకపోవడం వల్ల, చెత్తను కాల్చడం వల్ల, దుమ్ము ధూళి వచ్చిన సందర్భాలలో వాయు కాలుష్యం ఏర్పడిందని అన్నారు. దీని వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూరు మండల నాయకులు మేకల నరసింహులు, మోష, ఆంజనేయులు, తిమ్మప్ప, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన పంచాయతీ కార్యదర్శి

## ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

కేటిదొడ్డి, సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం) ముసాయిదా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కేటిదొడ్డి ఎంపీడీఓ రమణరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటరు జాబితా సవరించినట్లు తెలిపారు. సెప్టెంబర్10న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి కూడా ఓటర్ల తుది జాబాతాను ఈ నెల 10వ తేదీన తుది జాబితాను వెల్లడించనున్నట్లు ఎంపీడిఓ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీఓ కృష్ణమోహన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



అదనపు యూరియా కేంద్రాలకు ఈ- పాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నా జిల్లా కలెక్టర్

## రైతుల సౌలభ్యం కోసం అదనపు యూరియా కేంద్రాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, సెప్టెంబర్ 08 ( నమస్తే ఉదయం): ప్రస్తుత వానాకాలం పంటల సాగు దశలో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో, పారదర్శకంగా అందించుటకు జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలతో పాటు పాక్స్ లలో అదనపు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం తెలిపారు. ఈ విక్రయ కేంద్రాలకు అవసరమైన ఈ-పాస్ యంత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తన ఛాంబర్ లో పాక్స్ డిలర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దీంతో రైతులు ఎలాంటి నిరీక్షణ లేకుండా తమ గ్రామం లోనే యూరియాను కొనుగోలు చేసుకోవచ్చన్నారు. యూరియా పంపిణీలో బాధ్యత వహించే సిబ్బందికి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కూడా అందించామన్నారు. రైతులు తమ తమ గ్రామాలకు కేటాయించిన రైతు వేదికలలో లేదా అదనపు విక్రయ కేంద్రాలలోనే యూరియా కొనుగోలు చేసుకోవాలన్నారు. యూరియా పంపిణీ వ్యవసాయ విస్తరణ అధికారుల పర్యవేక్షణలో పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని. రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు, పంట నమోదు పత్రాలు తీసుకువచ్చి మాత్రమే యూరియా పొందాలన్నారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి ఘటనలు చోటుచేసుకుంటే, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరానికి మించిన యూరియాను వాడవద్దని శాస్త్రీయ పద్ధతిలో యూరియాను వినియోగించాలన్నారు.

**జిల్లాలో ఏర్పాటైన అదనపు యూరియా విక్రయ కేంద్రాలు:**

బచ్చన్నపేట మండలం:
ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలు (పాక్స్)కట్కూర్, కొన్నే, కోడ్వాటూర్, నాగిరెడ్డిపల్లి,
లింగంపల్లి.
పాలకుర్తి మండలం:
రైతు వేదికలు చెన్నూర్, విష్నూర్, ముత్తారం, గూడూరు
పాక్స్ తొర్రూర్ - ఇరవెన్ను.
చిల్పూర్ మండలం:
పాక్స్ స్టేషన్ ఘన్పూర్, రైతు వేదిక లింగంపల్లి.
జనగాం మండలం:
పాక్స్ పెంబర్తి
రైతు వేదిక ఒబులేశ్వాపూర్.



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసి నియోజకవర్గ అభివృద్ధి కి నిధులు కేటాయించాలని వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

## పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### వెంటనే స్పందించి 21 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి

జనగామ, సెప్టెంబర్ 08 ( నమస్తే ఉదయం): మైనారిటీల సంక్షేమ,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆప్యాయతతో ఎమ్మెల్యే ని "చెల్లి బాగున్నావా?" అంటూ పలకరించగా, ఎమ్మెల్యే కూడా "అన్నా నేను బాగున్నాను, మీరు బాగున్నారా?" అని ప్రత్యుత్తరమిచ్చారు. ఇరువురి మధ్య ఈ సోదరభావపూర్వక సంభాషణ స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పింది. తర్వాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలోని తండాలు, గూడాలలో రహదారుల దయనీయ పరిస్థితిని వివరించారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె వాపోయారు. రహదారుల మరమ్మతులకు తక్షణం నిధులు కేటాయించాలని మంత్రి ని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థనను ఆలకించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు వెంటనే స్పందించి 21 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి ప్రజల తరపున మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

# నెక్స్ జెన్ హాస్టల్ నిర్వాహకుడు అమర్నాథ్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్, 8 (నమస్తే ఉదయం)ప్లాట్స్ యజమానులపై దౌర్జన్యం చేస్తున్న నెక్స్ట్ జెన్ హాస్టల్ నిర్వాకుడు అమర్నాథ్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని వినాయక నగర్ కోదూరు మెన్స్ ప్లాటు ఓనర్స్ డిమాండ్ చేశారు. గచ్చిబౌలి వినాయక నగర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అమర్నాథ్ రెడ్డి దౌర్జన్యాలను వివరించారు. బిల్డింగ్ నిర్మాణ సమయంలో అమర్నాథ్ రెడ్డి హాస్టల్ నడుపుకుంటానాని 2013లో అద్దెకు తీసుకున్నాడు. 2021 వరకు సక్రమంగానే కిరాయి చెల్లించాడని కరోనా సమయం నుండి ఇబ్బందులు గురి చేస్తున్నాడని తెలిపారు. ఇప్పటి వరకు ప్లాటు యజమానులకు 3 కోట్లు ఇవ్వాల్సి ఉందని డబ్బులు ఇవ్వడం లేదని తెలిపారు. కిరాయి ఇవ్వకపో బిల్డింగ్ ఖాళీ చేయకపోవడంతో కోర్టుకి వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నామని అయినా ఖాళీ చేయకపోగా రౌడీలతో తమపై దాడి చేయించాడని వాపోయారు. దాదాపు నలభై మంది వరకు వచ్చి కోర్ట్ నుంచి వచ్చిన బెలిఫ్ (అధికారులు) మీద కూడా దాడి చేశారు. తమ గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీసులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్లాట్స్ యజమానులు

కేసు నమోదు చేసినప్పటికి ప్రధాన నిందితుడు అమర్నాథ్ రెడ్డిని అరెస్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు అధికారులపైన దాడి చేసిన అమర్నాథ్ రెడ్డితో తమకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మాపై దాడి చేసిన వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలనీ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలు చూసుకోని ఈ ప్రాంతంలో అమర్నాథ్ రెడ్డి దౌర్జన్య కాండ కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. హాస్టల్ గొడవ విషయంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ వాక్యలు సరైనవి కావని మేము 30 మంది బౌన్సర్ లతో వెళ్లామని ఎమ్మెల్యే అనడం హాస్యాస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే అండదండలు చూసుకొని అమర్నాథ్ రెడ్డి రెచ్చిపోతున్నాడని గుండాలకు శాసనసభ్యుడు సపోర్ట్ మంచిది కాదన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తమపై జరిగిన దాడిని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయాలని గచ్చిబౌలి పోలీసులకు ఆదేశించిన వారు పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే తో పాటు గచ్చిబౌలి పోలీసుల అండదండలతో అమర్నాథ్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నాడని ఆరోపించారు. గచ్చిబౌలిలోనే తిరుగుతున్న అమర్నాథ్ రెడ్డిని దొరకడం లేదని పోలీసులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి అమర్నాథ్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఫ్లాట్ యజమానులు పాల్గొన్నారు.

# మానవుని సర్వతోముఖాభివృద్ధి విద్యతోనే సాధ్యం

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ టి. రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్, 8 (నమస్తే ఉదయం) మానవాళి సర్వతోముఖాభివృద్ధి విద్యతోనే సాధ్యమని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్ అన్నారు. చందానగర్ న్యూ గుడ్ షెప్పర్డ్ ( మూగ, చెవిటి) హైస్కూల్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కన్వీనర్ రామస్వామి యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ నోటు పుస్తకాలు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటు తనానికి కారణం నిరక్షరాస్యత అని భావించి యూనిస్కో వారు 1967 సెప్టెంబర్ 8వ తేదీని ప్రపంచ అక్షరాస్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. విద్య ప్రాథమిక హక్కుగా వ్యక్తిగత సామాజిక అభివృద్ధిలో కీలక భాగమని గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్య, ఉపాధి అభివృద్ధి అవకాశాలకు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా దూరంగానే ఉ


విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.

న్నారని దేశంలో మిజోరాం, త్రిపుర, లక్షద్వీప్, కేరళ రాష్ట్రాలు అక్షరాస్యతలో ముందంజలో ఉంటే బీహార్, అరుణాచల ప్రదేశ్, రాజస్తాన్ అట్టడుగున ఉండటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలలో అండోరా దేశం నూరు శాతం అక్షరాస్యతతో ఉందని మన దేశంలో అక్షరాస్యత 80.9 ఉండగా ఇందులో పురుషులు 87.2 మహిళలు 74.6 ఉన్నారని ప్రపంచ జనాభాలో 86 శాతం మంది అక్షరాస్యులుగా ఉన్నారని వివరించారు. చదువుకు వయసుతో నిమిత్తము లేదని సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వంతో పాటు పౌర సమాజం కూడా కృషి చేయాలాని అప్పుడే అభివృద్ధి చెందిన దేశాల సరసన మనం ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సీ, ఉపాద్యాయులు శోభ, అంజలి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ప్రొడక్ట్స్ తాజా పురోగతులు"

# శిక్షణా కార్యక్రమం ప్రారంభం

బుద్వేల్, సెప్టెంబరు 8 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ లోని భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) ఆధ్వర్యంలో "చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్ , విలువ ఆధారిత ప్రొడక్ట్స్ తాజా పురోగతులు" అనే ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం నుంచి ఈ నెల 12 వరకు కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ( కే జీ బీ వీ ఎస్ ) నుండి 30 మంది విద్యార్థులు , ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఐసిఏఆర్- ఐఐఎంఆర్, హైదరాబాద్ డైరెక్టర్ (ఇన్చార్జ్) డాక్టర్ జి. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తన సందేశంలో మిల్లెట్స్ ను "పోషక ధాన్యాలు (న్యూట్రీ సెల్లెట్ లుగా)"గా పేర్కొంటూ, అవి పోషక భద్రత, వాతావరణ అనుకూలత, జీవనోపాధి అవకాశాలకు కీలకమైనవి అని అన్నారు. విద్యార్థులు వ్యవసాయంపై, ముఖ్యంగా మిల్లెట్స్ పై శాస్త్రీయ ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇవి దేశీయ, అంతర్జాతీయ



రాజేంద్రనగర్‌లోని
ఐ ఐ ఎం ఆర్ ను సందర్శించిన విద్యార్థులు, అధ్యాపకులు

స్థాయిలో ప్రాధాన్యత సాధిస్తున్నాయని ప్రస్తావించారు. ఐసీఏఆర్ ఐఐఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త , శిక్షణా కార్యక్రమ డైరెక్టర్ డాక్టర్ ఎ. శ్రీనివాస్ పాల్గొన్న వారికి స్వాగతం పలుకుతూ, శిక్షణ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా చిరుధాన్యాల ప్రాసెసింగ్ సాంకేతికతలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, వ్యాపారావకాశాలు వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కలుగుతుందని తెలిపారు. ఎన్ సీ ఇ ఆర్ టి- పీఎస్వి సివిఐవిఇ, భోపాల్ వృత్తి విద్యా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రవిచంద్రన్ శిక్షణ పర్యవేక్షకుడిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, మిల్లెట్స్ ప్రాసెసింగ్, విలువ వృద్ధిపై నైపుణ్యాధారిత విద్యను పాఠశాల స్థాయి వృత్తి విద్యలో భాగం చేయడం అవసరం అన్నారు . దీని ద్వారా విద్యార్థులు భవిష్యత్ వ్యవసాయ ఆహార రంగ వ్యాపార అవకాశాలను అన్వేషించగలరని అన్నారు. ఈ ఐదు రోజుల శిక్షణలో చిరుధాన్యాల అధునాతన ప్రాసెసింగ్ పద్ధతులు, ఉత్పత్తుల వైవిధ్యం, విలువ శ్రేణి అవకాశాలు, పోషక ప్రాముఖ్యత వంటి అంశాలను పరిచయం చేస్తారు. అలాగే ప్రాక్టికల్ ప్రదర్శనలు, నిర్వహించబడతాయి, దీని ద్వారా విద్యార్థుల నేర్చుకునే సామర్థ్యం, నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుంది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా, ఐసిఏఆర్-ఐఐఎంఆర్ మిల్లెట్స్ పై గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచడం, యువతను "మిల్లెట్స్ విప్లవం'లో భాగస్వాములను చేయడం పట్ల తన కట్టుబాటును ప్రతిబింబిస్తోందన్నారు.

# బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది

## చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని అదే కామారెడ్డి వేదికగా సెప్టెంబర్ 15న విజయోత్సవ నిర్వహిస్తున్నాం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం గాంధీభవన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం, టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణ పై చర్చించారు ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42 రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి




పంపించినప్పటికీ, ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 10 రంగారెడ్డి జిల్లా జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటర్ జాబితా

### ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్

రంగారెడ్డి,సెప్టెంబర్08(నమస్తే ఉదయం)రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జెడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ వెల్లడించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు.ముసాయిదా జాబితా,పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు.వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి,అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు.మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు.తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,డిప్యూటీ సీఈఓ రంగారావు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి ఎన్.మహేష్,ఆవుల యాదయ్య,కె.రాజ్ కుమార్,బిఆర్ఎస్ నుండి వనం శ్రీనివాస్,బిజెపి నుండి కె.అనంతయ్య గౌడ్,అంబాజీ శ్రీనివాస్,సిపిఐ(యం) నుండి పగడాల యాదయ్య,సిపిఐ నుంచి పాలమాకుల జంగయ్య,పానుగంటి పర్వతాలు,టిడిపి నుండి జే.రవీందర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల రమాదేవికి కాళోజి సాహిత్య పురస్కారం

### జనగామ కవులు కళాకారుల హర్షం

జనగామ, సెప్టెంబర్ 08 (నమస్తే ఉదయం): జిల్లాకు చెందిన ప్రముఖ కవయిత్రి , రచయిత్రి, కాలమిస్ట్, కార్టూనిస్ట్ నెల్లుట్ల రమాదేవికి ప్రతిష్టాత్మక కాళోజీ పురస్కారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల జనగామ కవులు కళాకారులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. రమాదేవి 2013 సంవత్సరానికి గాను తెలుగు విశ్వవిద్యాలయం వారు 'కథ' విభాగంలో "కీర్తి పురస్కారాన్ని" ప్రకటించారు. ఈమె బహుముఖ ప్రజ్ఞాశాలి. ఈమె కథలు, కవిత్వం రాయడమేకాక కార్టూన్ ప్రక్రియలోకూడా ఆమెకు మంచి ప్రవేశం ఉంది. రమణీయం, మనసు భాష, మనసు మనసుకూ మధ్య పుస్తకాలను వెలువరించారు. ఆమె సాహిత్య కృషిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి కాళోజీ పురస్కారం గ్రహీతగా ఎంపిక చేసింది. కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ప్రఖ్యాత రేడియో గాయనీ గంగరాజు సుశీల దేవి వర్ధంతి సభలో రమాదేవి ప్రసంగం ఎంతగానో అకట్టుకుంది. మహిళగా సామాజిక కట్టుబాట్లను అధిగమించి మహిళా అభ్యున్నతి కోసం, సామాజిక అభివృద్ధి కోసం వారు చేసిన రచనలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. కవులు కళాకారుల ఐక్యవేదిక సంస్థలు జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనరసింహ చారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర గౌడ రచయితల సంఘం గద్దం మనోజ్ కుమార్ గౌడ్, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయి కిరణ్, కవులు పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్ తదితరులు ఉన్నారు.





## ఎస్సీ, ఎస్టీ, కోయ రైతులకు ఉచిత కోళ్ల పంపిణీ చేసిన ఉద్యాన విశ్వవిద్యాలయం

సిద్దిపేట్ (ములుగు), సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం)ఎస్సీ, ఎస్టీ రైతులకు కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం కల్పించడమే ధ్యేయంగా ప్రారంభించిన ఉచిత కోళ్ల పంపిణీ రెండో విడత కార్యక్రమాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం ములుగు జిల్లాలో చేపట్టింది. ఈ మేరకు ఉచితంగా సోనాలి జాతి కోడి పిల్లల పంపిణీని చేసింది. వర్సిటీకి ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికల కింద కేటాయించిన నిధులను ఈ పథకానికి వెచ్చించినట్లు వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు. తొలివిడతగా మహబూబాబాద్ జిల్లాలో పంపిణీ చేపట్టగా, రెండో విడతలో ములుగు జిల్లాలోని రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామమైన కొండపర్తి ( తాడ్వాయి మండలం) లో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ములుగు మండలంలోని జోగన్నపేటలో ఎస్సీ, ఎస్టీ రైతులకు సైతం ఈ సోనాలి రకం కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు పంపిణీచేసే కోడి పిల్లల్లో.. రెండు పుంజులు, 8 పెట్టలు ఉంటాయని వర్సిటీ హార్టికల్చర్ డీన్ డాక్టర్ జే.చీనా తెలిపారు. "60 రోజుల్లో 2-3 కిలోల మేరకు పెరుగుతాయి. పెట్టలు రెండో నెల నుంచి గుడ్లు పెడతాయి. గుడ్లు, మాంసం అమ్మకాల ద్వారా రైతులకు లాభం చేకూరుతుంది. రైతుల జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహద పడేలా ఈ పథకాన్ని చేపట్టినట్లు" ఆయన అన్నారు. 150 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు, 60 కోయ కుటుంబాలకు చెందిన రైతులకు 6 వారాల వయసున్న 10 కోడి పిల్లలు చొప్పున అందజేశారు. మరిన్ని జిల్లాలకు సైతం ఈ పథకాన్ని వర్తింప చేస్తామని తెలిపారు. ఈ పథకం లో పంపిణీ చేసిన కోడి పిల్లలకు కోడి పిల్లలు తూకం వచ్చేందుకు, అవి ఆరోగ్యంగా పెరిగేందుకు కావలసిన సలహాలు, జాగ్రత్తలను స్థానిక వెటర్నరీ అధికారులు, శాస్త్రవేత్తలు అందచేస్తారు.

# విద్యార్థులకు మార్గదర్శకులు గురువులే: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్8(నమస్తే ఉదయం)విద్యార్థులకు మార్గదర్శకులు గురువులేనని, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షనల్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో దేశ అభివృద్ధి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం ఉపాధ్యాయుల అంకితభావం, శ్రమను గుర్తించి వారిని గౌరవించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ తన





విద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ,విలువలే తన విజయానికి పునాది కాగా,అవే ఐఏఎస్ స్థాయికి తీసుకువచ్చాయని, ఆ విలువలను ఇప్పటికీ ప్రతిరోజూ తన జీవితంలో పాటిస్తున్నానని అన్నారు. జిల్లాలో పదవ తరగతి-2025 ఫలితాల్లో రాష్ట్రంలో 32వ స్థానం నుండి 26వ స్థానానికి చేరి 10.36 వృద్ధి సాధించిందని,ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, మరింత నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యూట్యూబ్ తదితర వనరుల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలన్నారు. ప్రతి టీచర్ 10 మంది విద్యార్థులను అడాప్ట్ చేసుకొని మోటివేట్ చేసి వాళ్ళను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి వారం రెండు పాఠశాలలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. పాఠాలను సరిగ్గా అర్థం చేసుకోలేని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, మంచి ఫలితాలు సాధించాలన్నారు. గద్వాల్ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన విద్యతో పాటు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. గద్వాల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సమాజంలో అత్యున్నత స్థానాలను సాధిస్తూ, గొప్ప ప్రేరణగా నిలిచారని ,ఎస్బీఐ చైర్మన్ కూడా ఆ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.విద్యా ప్రగతికి ఉపాధ్యాయుల సూచనలను స్వీకరించి, వాటిని కార్యరూపంలోకి తీసుకొస్తామని తెలిపారు. టీచర్ యొక్క ప్రవర్తనను బట్టి పిల్లల ప్రవర్తన ఉంటుందాని కావున ఉపాధ్యాయులు ఉన్నతంగా ఉంటూ పిల్లలకి చదువుతో పాటు, ఫిజికల్ ఎడ్యుకేషన్ కూడా ఇవ్వాలని అన్నారు.మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులు మెరుగైన విద్యతో పాటు క్రమశిక్షణలో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. భారతదేశానికి రాష్ట్రపతి అయిన వారు కూడా తమ గురువుల సూచనలు పాటిస్తూ ఉన్నతస్థాయి సాధించారని,ఇది ఉపాధ్యాయుల పాత్రను ప్రదర్శిస్తుందని చెప్పారు.ప్రపంచ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థుల జీవితాల్లో వారు బోధించే ప్రతి విద్య విలువ అత్యంత ముఖ్యమని అన్నారు. గద్వాల్ ప్రాంతం ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని, ఉపాధ్యాయుల కృషి వల్ల అక్షరాస్యత,విద్యా ప్రమాణాల్లో ఉన్నత స్థాయి సాధించబడిందని గుర్తు చేశారు.గట్టు మండలం భారతదేశంలో వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటి అయితే,ఈరోజు అక్షరాస్యత మెరుగుపడుతూ ముందుకు వెళ్తుందని తెలిపారు. మట్టిలో మాణిక్యం ఉన్నట్టే, గ్రామీణ ప్రాంతంలోని ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉత్తమ స్థాయికి తీసుకువచ్చారని అన్నారు.ప్రతి రంగానికి ఒక గురువు ఉంటారని అన్ని రంగాల్లో ఉన్నతంగా అభివృద్ధి చెందడానికి గురువుల తోడ్పాటు అవసరమని అన్నారు. గురువులు సమాజానికి అవసరమయ్యే భావిభారత పౌరులను తీర్చిదిద్దే విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేయాలన్నారు.గద్వాల్ జిల్లాలో 55 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేసిన 10 పాఠశాలల ఉపాధ్యాయులకు కలెక్టర్,గద్వాల్ శాసనసభ్యులు వారికి ప్రశంస పత్రం, మేమెంటో, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వయోజనవిద్యా శాఖ మార్గదర్శిని పుస్తకం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని, మండల విద్యాశాఖ అధికారులు , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలీ

## బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ లోని సివిల్ సప్లై కార్యాలయంలో ఏఎస్ఓ అధికారిని బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మట్టే ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా లోని అర్హులైన నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డులను సకాలంలో ఇవ్వాలని, అలాగే గ్రామ పంచాయతీరాజ్ ఎలక్షన్ కోడ్ వస్తున్న సందర్భంగా పెండింగ్ లో ఉన్నటువంటి రేషన్ కార్డులు నిరుపేదలైన ప్రజలకు మంజూరు చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో ఒక రేషన్ కార్డు ఇవ్వకపోవడం సిగ్గుచేటనీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు పొందిన నిరుపేదలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు అభివృద్ధి, న్యాయం జరుగుతుందని మరొకసారి నిరూపించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. హామీ ఇచ్చిన



పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుపోతుంటే ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బురద చల్లుతున్నారు. రాబోయే గ్రామపంచాయతీ, కార్పొరేటర్ ఎలక్షన్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కే పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీలు మహేందర్, హేమంత్, ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు శివ, సోషల్ మీడియా కన్వీనర్ గజానంద్ శేఖర్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ హర్షద్ సోను, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ పడితే అక్కడే కిక్కు

## తెల్లవారుజాము నుంచే మద్యం విక్రయాలు
## ఇండ్ల మధ్యనే మద్యం విక్రయాలు
## ఇండ్ల ముందు ఖాళీ సీసాల దర్శనం
## తెల్లవారకు ముందే మద్యం విక్రయాలు
## చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
## మాముళ్లు మత్తులో ఎక్సైజ్ శాఖ?



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8(నమస్తే ఉదయం) జోగుళాంబ గద్వాల జిల్లాలో బెల్టు షాపుల బెండు తీసే వారు కరువయ్యారు. వైన్ షాపు పక్కన పర్మిట్ల రూముల వైపు అసలు చూడడమే లేదు. మందుబాబులు కిక్కు కోసం ఉదయం10 గంటల వరకు ఆగాల్సిన పని లేదు. కోడి కూతకు ముందు నుంచే టీషాపుల్లా బెల్టు షాపులు తెరుస్తున్నారు. దీంతో తెల్లవారుజాము నుంచే తాగి ఊగుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలో ఏ పల్లెలో కూడా ఏ సమయంలోనైనా మద్యం దొరుకుతోంది. దీంతో గద్వాల జిల్లా మద్యం మత్తులో జోగుతోంది. మద్యం వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది తప్ప తగ్గడం లేదు. మందుబాబులతో మరింతగా మందు తాగించడమే లక్ష్యంగా మద్యం పాలసీ అమలవుతోందని పలువురు విమర్శిస్తున్నారు. మందుబాబుల బలహీనతను దృష్టిలో ఉంచుకుని తెల్లవారుజాము నుంచే టీషాపులా తెరుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీరికి రాజకీయ అండతో పాటు అధికారుల సహకారం మెం దుగా ఉందనే వాదన వినిపిస్తోంది.

### ఎక్కడ చూసినా బెల్టుషాపులు

జిల్లాలో 28 వరకు మద్యం షాపులుంటే 4 వేలకు పైగా బెల్టు షాపులు ఉండటం గమనార్హం. దీంతో కూరగాయల షాపుల కంటే మద్యం షాపులే ఎక్కువగా ఉన్నట్టు తేలింది. చిన్న చిన్న గ్రామాల్లో సైతం రెండు, మూడు బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఇక అర్బన్ ప్రాంతాల్లో వైన్‌షాప్‌ల పక్కనే అనధికార పర్మిట్ రూములు వెలిశాయి. దీంతో మద్యం లభ్యత పెరిగి విచ్చలవిడిగా వినియోగం అవుతున్నట్టు తెలుస్తోంది.

### కిక్కు కోసం క్యూ

జిల్లా కేంద్రంలో వైన్ షాపు పక్కనే మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. కూలీ నాళ్లు చేసుకునే వాళ్లు కిక్కు కోసం వైన్ షాపు పక్కన ఉన్న ఫర్మిట్ రూమ్ లకు క్యూ కడుతున్నారు. ఫర్మిట్ రూమ్ ల వద్ద తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యరాత్రి వరకు మద్యం దొరుకుతుందంటా. అలాగే జిల్లా కేంద్రంలో బెల్టుషాపుల నిర్వహించే వారి సంఖ్య పెరిగిపోవడంతో విచ్చల విడిగా మద్యం దొరుకుతోంది. మందుబాబులు ఇండ్ల మధ్యనే మద్యం సేవించి ఖాళీ సీసాలు పగులగొట్టి వెళ్తున్నారు. ఉదయం లేవంగానే కాలనీవాసులకు మద్యం సీసాలే దర్శనం ఇస్తున్నాయి. కొన్ని చోట్ల మద్యం సీసాలు పగులగొట్టి వెళ్లడంతో అవి గుచ్చుకుని చిన్నపిల్లలకు గాయాలవుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.

### ఎఅధికారుల పర్యవేక్షణ ఏదీ

గద్వాల ఎక్సైజ్ శాఖ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే విచ్చల విడిగా బెల్టు షాపులో మద్యం విక్రయాలు జరుగుతోంది. తెల్లవారుజాము నుంచే మద్యం లభిస్తుండడంతో కూలీనాలీ చేసుకునే మందుబాబులు మందు తాగేసి పనులకు వెళ్లడం లేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. బెల్టు షాపులపై అధికార యంత్రాంగం నిఘా పెట్టి చర్యలు తీసికోవాలని కోరుతున్నారు.



# ఘనంగా బేతేనియ ప్రార్థన మందిరం 25వ వార్షిక మహోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కమ్యూనిటీ హాల్ లో బేతేనియ ప్రార్థన మందిరం 25 వ వార్షిక మహోత్సవం కార్యక్రమానికి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బేతేనియ ప్రార్థన మందిరం 25 వ వార్షిక మహోత్సవ సందర్భంగా సంఘ సభ్యులకు, యూత్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవఎఇ సీయోను రాజు, ప్రసంగీకులు జీ.సముయేలు, పాస్టర్ ఆర్.పి దాస్, బ్రదర్. రాయుడు, కిరణ్ అండ్ టీం, నిఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా

## వాల్మీకి నగర్ లో రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ లోని శివాలయంని అనుకుని ఉన్న కాలనీలో రూ.20 లక్షల నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రోడ్డు పనులను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాలనీ వాసులకు ఇచ్చిన హామీ మేరకు మొదటగా డ్రైనేజీ పనులు, ఆ తర్వాత మంజీరా వాటర్ లైన్ రెండు పనులు పూర్తయ్యాక రోడ్డు పనులను ప్రారంభించామని అన్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తి కావడంతో హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ముందుండి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి నాక్ ఇంజనీర్ మనోజ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి, చందు, మల్లికార్జున్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# దీపికా క్యాటరింగ్ చైర్మన్ శ్రీనివాస్‌ను సన్మానించిన జిల్లా గణేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో మహంకాళి నగర్ నివాసి మాధారపు శ్రీనివాస్ ప్రముఖ ఛానల్ రాజ్ న్యూస్ అద్వర్యంలో వివిధ రంగలవారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బెస్ట్ క్యాటరింగ్ స్వర్వీస్ అచీవ్మెంట్ అవార్డ్ దీపికా క్యాటరింగ్ అధినేత శ్రీనివాస్ కు ఇచ్చారు. ఈ శుభ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ శ్రీనివాస్ నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ రాజ్ న్యూస్ వివిధ రంగాల వారీగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన సంస్థలకు అవార్డులు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సితక్క ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న దీపికా క్యాటరింగ్ అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాటరింగ్ సర్వీస్ అనేది మాములు విషయం కాదని క్వాంటిటి, క్వాలిటీ టైమింగ్ పక్కాగా పాటించిన వారికి మాత్రమే ఇలాంటి అవార్డుకు అర్హులని, ఇలాంటి అవార్డులు శ్రీనివాస్ మరెన్నో అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమేష్, సూరిబాబు, శ్రీనివర్, రాజ్ న్యూస్ రిపోర్టర్ దామోదర్ రెడ్డి, దీపికా క్యాటరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో వినాయక నిమజ్జనానికి బండి రమేష్ కృషి

## ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం నిబద్ధత వహించింది

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8 (నమస్తే ఉదయం) కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా, విజయవంతంగా జరిగాయి. ఈ విజయవంతానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ చేసిన కృషి విశేషమని యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పండుగకు కొత్త శోభ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సమగ్ర ఏర్పాట్లు జరగగా, భద్రతా బందోబస్తును పటిష్టంగా అమలు చేసినట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయడం గమనార్హమని శివ చౌదరి అన్నారు. ఇక బోనాల పండుగతో పాటు వినాయక నిమజ్జన ఏర్పాట్లను కూడా బండి రమేష్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఆయన వివరించారు. ప్రజలతో మమేకమై పండుగ వాతావరణం ఐక్యతతో, ఆనందభరితంగా కొనసాగేలాగా కృషి చేశారని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వినాయక మండపాల వద్ద ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పే దిశగా చర్యలు తీసుకుంటామని, గణేశుని తొమ్మిది రోజులపాటు నిష్ఠతో పూజించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నామని శివ చౌదరి తెలిపారు. ఈ విధంగా ఆధ్యాత్మికతతో కూడిన పూజల ద్వారా ఉత్సవాల వైభవం మరింత పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ సరఫరా, పటిష్ట భద్రతా ఏర్పాట్లు, బండి రమేష్ పర్యవేక్షణతో కూకట్‌పల్లిలో వినాయక నిమజ్జనం ఘనంగా, విజయవంతంగా పూర్తయిందని శివ చౌదరి స్పష్టం చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733